క్లుప్తంగా

అందరికీ శుభం కలగాలి



ఎమ్మెల్యే కిరణ్‌కుమార్

రణస్థలం: శోభకృత్ నామ సంవత్సరంలో ప్రజలందరికీ శుభాలు కలగాలని ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ ఆకాంక్షించారు. ఈ మేరకు మంగళవారం ప్రకటన విడుదల చేస్తూ ఉగాది శుభాకాంక్షలు తెలియజేశారు.

పీడీఎస్ బియ్యం పట్టివేత

శ్రీకాకుళం రూరల్: మండలంలోని నైర గ్రామంలో కామినేని శ్రీరాములుకు చెందిన పశువుల షెడ్‌లో అక్రమంగా నిల్వ ఉంచిన 1,400 కేజీల పీడీఎస్ బియ్యాన్ని విజిలెన్స్ ఎస్ఐ బి.సింహాచలం, పౌరసరఫరాల అధికారి జాఫర్ షరీఫ్‌లు మంగళవారం పట్టుకున్నామన్నారు. శ్రీరాములును విచారించగా లబ్ధిదారుల నుంచి కొనుగోలు చేసి, అధిక ధరలకు అమ్మేందుకు నిల్వ ఉంచినట్లు చెప్పాడు. స్వాధీనం చేసుకున్న బియ్యం విలువ రూ.53,200 ఉంటుందని, శ్రీరాములుపై కేసు నమోదు చేశామని ఎస్ఐ తెలిపారు.

శతశాతం ఫలితాలే లక్ష్యం



విద్యార్థులకు హాల్ టికెట్లు పంపిణీ చేస్తున్న ఆర్‌జేడీ

లావేరు: పదో తరగతి విద్యార్థులు బాగా చదివి శతశాతం ఫలితాలు సాధించాలని ఆర్‌జేడీ జ్యోతికుమారి అన్నారు. లావేరు హైస్కూల్లో మంగళవారం జరిగిన ఫేర్‌వెల్ డేలో ఆర్‌జేడీ పాల్గొని విద్యార్థులకు హాల్ టికెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఒత్తిడికి గురికాకుండా ప్రణాళికాబద్ధంగా చదివితే ఎక్కువ మార్కులు సాధించవచ్చన్నారు. కార్యక్రమంలో ఎంఈఓ ఎల్.ఈశ్వరరావు, లావేరు హైస్కూల్ హెచ్ఎం పట్నాన రాజారావు, ఉపాధ్యాయులు మీసాల శ్రీనివాసరావు, విద్యార్థులు పాల్గొన్నారు.

కళాకారులు దళారులను నమ్మవద్దు



డీపీఆర్‌ఓ బాలమాన్‌సింగ్

శ్రీకాకుళం కల్చరల్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న నవరత్నాల్లో భాగంగా అందిస్తున్న కళాకారుల పింఛన్లకు అవసరమైన గుర్తింపు కార్డుల కోసం దళారులను నమ్మి మోసపోవద్దని జిల్లా పౌరసంబంధాల అధికారి కె.బాలమాన్‌సింగ్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గతంలో ఈ కార్యాలయం నుంచి జారీ చేసిన కార్డుల మాదిరిగానే కొందరు దళారులు నకిలీ కార్డులు సృష్టించి కళాకారుల నుంచి అధిక మొత్తంలో డబ్బులు వసూలు చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. ఇప్పటికే జలుమూరు, కొత్తూరు, నరసన్నపేట తదితర మండలాల్లో డప్పు, ఇతర కళారంగాల కళాకారులు పింఛన్ల విషయమై గ్రామ సచివాలయాల్లో దరఖాస్తు చేసుకోగా, వారు సమర్పించినవి నకిలీ గుర్తింపు కార్డులుగా తేలినట్లు పేర్కొన్నారు. గుర్తింపుకార్డుల కోసం జిల్లా పర్యాటక అధికారి, పర్యాటక శాఖ శ్రీకాకుళం అనే చిరునామాలో అవసరమైన ధ్రువీకరణ పత్రాలు జతచేయాల్సి ఉంటుందని తెలిపారు. సమన్వయ కమిటీ ఆమోదంతో గుర్తింపు కార్డులు మంజూరవుతాయని స్పష్టం చేశారు.

ప్రమాణాలతో కూడిన విద్య లక్ష్యం : వీసీ



వర్సిటీ క్యాలెండర్, డైరీ ఆవిష్కరిస్తున్న వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ నిమ్మ వెంకట రావు

ఎచ్చెర్ల క్యాంపస్: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విశ్వవిద్యాలయంలో ప్రమాణాలతో కూడిన విద్య యువతకు అందించడం లక్ష్యమని వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ నిమ్మ వెంకటరావు అన్నారు. విశ్వవిద్యాలయం పాలక మండలి సమావేశ మందిరంలో మంగళవారం ఉగాది సందర్భంగా క్యాలెండర్, డైరీ ఆవిష్కరించి అధికారులతో సమీక్షించారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ప్రొఫెసర్ సీహెచ్ఏ రాజేంద్రప్రసాద్, ప్రిన్సిపాల్ బిడ్డిక అడ్డయ్య, ప్రొఫెసర్ పీలా సుజాత పాల్గొన్నారు.

వైద్య శిబిరానికి విశేష స్పందన



వైద్య శిబిరం నిర్వహిస్తున్న దృశ్యం

గార: గార మండల ప్రజా పరిషత్ కార్యాలయం వద్ద రాష్ట్ర నాటక అకాడమీ డైరెక్టర్ ముంజేటి కృష్ణమూర్తి ఆధ్వర్యంలో మంగళవారం ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ఎంపీపీ గొండు రఘురామ్ ప్రారంభించారు. విశాఖకు చెందిన బ్రిందా ఆస్పత్రి వైద్యులు 168 మందికి ఉచిత పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ పీస శ్రీహరిరావు, వైస్ ఎంపీపీ అరవల రామకృష్ణ, మార్పు దుర్గాప్రసాద్, వమరవల్లి ఉదయభాస్కరరావు పాల్గొన్నారు.



శ్రీకాకుళంలో విద్యార్థులకు రాగిజావ అందిస్తున్న ఉపాధ్యాయులు



జి.సిగడాం: సంతవురిటిలో విద్యార్థులకు రాగిజావ అందిస్తున్న ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు



లావేరు: లింగాలవలసలో రాగిజావను పంపిణీ చేస్తున్న నాయకులు, ఉపాధ్యాయులు

రాగిజావతో మెనూ.. పోషకాలు అదిరెను!



లావేరు: బెజ్జిపురం ఉన్నత పాఠశాలలో రాగిజావ అందిస్తున్న ప్రజాప్రతినిధులు, టీచర్లు

సర్కారు బడుల్లో చదివే విద్యార్థులకు ఇప్పటికే జగనన్న గోరుముద్దలో భాగంగా సంపూర్ణ పౌష్టికాహారాన్ని అందజేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం మరో అడుగు ముందుకేసింది. అనేక పోషక విలువలు కలిగిన రాగిజావను ఉదయం పూట అందజేయాలని నిర్ణయించింది. ఈ పథకాన్ని మంగళవారం రాష్ట్ర వ్యాప్తంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లావ్యాప్తంగా సర్కారు బడుల్లో సందడి వాతావరణం నెలకొంది. ప్రతి మంగళ, గురు, శనివారాల్లో విద్యార్థులకు రాగిజావను అందించనున్నారు. – సాక్షి నెట్‌వర్క్



రుచి అద్భుతం..



శ్రీకాకుళం రూరల్: ఇప్పిలి పంచాయతీ పరిధిలోని విద్యార్థులకు రాగిజావ అందిస్తున్న నాయకులు, టీచర్లు



ఎచ్చెర్ల క్యాంపస్: ఫరీదుపేట ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు రాగి జావ్ అందిస్తున్న నాయకులు, ఉపాధ్యాయులు



గార: శ్రీకూర్మం జెడ్పీ హైస్కూల్‌లో రాగిజావ పంపిణీ



రాగిజావ ఎంత బాగుందో..



శ్రీకాకుళం రూరల్: నైరా పంచాయతీ పరిధిలోని విద్యార్థులకు రాగిజావ అందిస్తున్న ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు



రణస్థలం: ఆదర్శ పాఠశాలలో రాగిజావ పంపిణీ చేస్తున్న వైఎస్సార్‌సీపీ విద్యార్థి విభాగం ఉత్తరాంధ్ర జోనల్ ఇన్‌చార్జి పాణికుమార్



ఎచ్చెర్ల: అల్లినగరం పాఠశాలలో రాగిజావ పంపిణీ చేస్తున్న ప్రజాప్రతినిధులు, టీచర్లు

ధర్మానను కలిసిన హిందీపండిట్లు



మంత్రి ధర్మానను సత్కరిస్తున్న 1998 బ్యాచ్ హిందీపండిట్లు

శ్రీకాకుళం రూరల్: రాష్ట్ర రెవెన్యూ రిజిస్ట్రేషన్ స్టాంపుల శాఖ మంత్రి ధర్మాన ప్రసాదరావు చొరవతోనే 1998 డీఎస్సీ బ్యాచ్‌కు చెందిన హిందీ పండిట్లకు న్యాయం జరిగిందంటూ పలువురు అభ్యర్థులు పేర్కొన్నారు. ఈ మేరకు మంత్రి ధర్మానను పెదపాడులోని క్యాంపు కార్యాలయంలో మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. తమను 2019లో రిక్రూట్ చేసినా ఎటువంటి జీతభత్యాలు ఇవ్వలేదని, మంత్రి ధర్మాన చొరవతో ఈ సమస్య పరిష్కారమయ్యిందని తెలిపారు. విద్యావ్యవస్థలో రాష్ట్ర ప్రభుత్వం విప్లవాత్మక మార్పులు తీసుకొస్తోందని కొనియాడారు. పట్టుదల కలిగిన వ్యక్తి సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అని, సమాజంలో ఆర్థిక అసమానతలు తగ్గాలనే ఆలోచనతో, రాష్ట్రప్రజల ప్రయోజనాల కోసం సుపరిపాలన సాగిస్తున్నారని పేర్కొన్నారు.

పోస్టాఫీసులో పార్శిళ్లతో పడిగాపులు



శ్రీకాకుళం హెడ్‌పోస్టాఫీసు వద్ద పార్శిళ్లతో నిరీక్షిస్తున్న సీఎస్‌లు, డీఓలు

శ్రీకాకుళం న్యూకాలనీ: ఇంటర్మీడియెట్ పబ్లిక్ పరీక్షల విధి నిర్వహణలో ఉన్న అధికారులకు ఇబ్బందులు తప్పడం లేదు. జవాబుపత్రాల పేపర్ల తరలింపు ప్రక్రియలో తీవ్ర జాప్యం జరుగుతోందని అధికారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. హెడ్ పోస్టాఫీసు సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా ప్రతిరోజూ పార్శిల్ ప్రక్రియలో తీవ్ర జాప్యం జరుగుతోందని చెబుతున్నారు. శ్రీకాకుళం నగర పరిధిలో ఉన్న 18 పరీక్ష కేంద్రాలకు సంబంధించిన జవాబు పత్రాల పార్శిళ్లు ప్రతిరోజు ఇక్కడికి బట్వాడా కోసం వస్తాయి. పోస్టాఫీసు సిబ్బంది భోజన విరామం పేరుతో బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తున్నారని పరీక్ష కేంద్రాల అధికారులు ఆరోపిస్తున్నారు. తాము మాత్రం భోజనాలు లేకుండా నాలుగైదు గంటల వరకు పోస్టాఫీసులోనే గడపాల్సి వస్తోందని వాపోతున్నారు. కలెక్టర్ శ్రీకేష్ బి.లాఠకర్, జేసీ నవీన్‌లు కూడా పరీక్షల ఏర్పాట్ల సమీక్షా సమావేశంలో ఈ విషయాన్ని స్పష్టం చేసినా.. వారి ఆదేశాలను సైతం బేఖాతరు చేస్తున్నారని చెబుతున్నారు. ఈ సమస్యపై పోస్టల్ సూపరిండెంటెంట్ దృష్టికి తీసుకువెళ్లి ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేయాలని విన్నవించినా ప్రయోజనం లేకపోయిందని ఇంటర్ పరీక్షల సీఎస్‌లు, డీవోలు అంటున్నారు. ఉన్నతాధికారులు స్పందించి పార్శిళ్లు సాఫీగా పంపించేందుకు సహకరించాలని గణపతి ధనుంజయరావు, సౌజన్య, హారిక, లక్ష్మీనారాయణ, బాలకృష్ణ, భవాని, చిన్నారావు, జగదీష్‌కుమార్ తదితరులు కోరుతున్నారు.

ఉత్సాహంగా ఫ్రెషర్స్ డే



డ్యాన్స్ చేస్తున్న విద్యార్థులు

శ్రీకాకుళం రూరల్: వైద్య రంగంలో అవకాశాలు పుష్కలంగా ఉంటాయని కిమ్స్ ఐకాన్ ఆస్పత్రి మత్తు విభాగాపతి డాక్టర్ ఎన్.వి.ఆర్.సోమరాజు అన్నారు. రాగోలు జెమ్స్ ఆసుపత్రిలో బొల్లినేని మెడిస్కిల్స్‌లో బీఎస్సీ పారామెడికల్ మొదటి సంవత్సర విద్యార్థుల స్వాగత వేడుకలు మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీనియర్లు, జూనియర్లు కలిసి మెలిసి ఉండాలని, వైద్య వృత్తిలో వస్తున్న నైపుణ్యాలను అందిపుచ్చుకోవాలని పిలుపునిచ్చారు. జెమ్స్ కళాశాల సీనియర్ ఫౌండర్ డాక్టర్ సుధీర్ మాట్లాడుతూ భవిష్యత్‌ను ఉన్నతంగా తీర్చిదిద్దుకునేందుకు ఈ వేడుక దోహదం చేస్తుందన్నారు. అనంతరం విద్యార్థుల ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ బాలచంద్రంనాయుడు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సీహెచ్ నాగేశ్వరరావు, అకడమిక్ డైరెక్టర్ లక్ష్మీ పద్మజ తదితరులు పాల్గొన్నారు.

ఎస్పీని కలిసిన డిప్యూటీ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్

శ్రీకాకుళం క్రైమ్ : శ్రీకాకుళం డిప్యూటీ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్‌గా పూర్తి అదనపు బాధ్యతలు స్వీకరించిన జి.సి.రాజారత్నం మంగళవారం ఎస్పీ జి.ఆర్.రాధికను జిల్లా పోలీసు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈయన ప్రస్తుతం విశాఖ డిప్యూటీ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్‌గా విధులు నిర్వర్తిస్తున్నారు.

చిరుధాన్యాలతో సంపూర్ణ పోషకాలు



ఉద్యోగులకు బహుమతులు అందజేస్తున్న ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్

రణస్థలం : పోషకాలు లభించే చిరుధాన్యాలతో కూడిన ఆహార పదార్థాలు తీసుకుంటే సంపూర్ణ ఆరోగ్యాన్ని పొందుతామని ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ అన్నారు. లావేరు, రణస్థలం ఐసీడీఎస్ ప్రాజెక్టుల ఆధ్వర్యంలో మంగళవారం రణస్థలంలో నిర్వహించిన పోషణ్ పక్వాడ వారోత్సవాలు, ఉగాది సంబరాల్లో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగువారి సంప్రదాయాలను మేళవించే ఉగాది పండుగ ఎంతో ప్రత్యేకత కలిగి ఉందన్నారు. జంక్ ఫుడ్ వల్ల ఆరోగ్యాలు పాడైపోతాయని, రాగులు, జొన్నలు, దంపుడు బియ్యం వంటి ఆహారం తీసుకుంటే మేలు కలుగుతుందని చెప్పారు. చిన్నారులు పోషకాహార లోపంతో ఇబ్బందులు పడకుండా అంగన్‌వాడీ కేంద్రాల్లో సంపూర్ణ పోషకాలతో కూడిన 15 రకాల ఆహార పదార్థాలను అందిస్తున్నట్లు తెలిపారు. అంగన్‌వాడీల సమస్యలు త్వరలోనే పరిష్కారమవుతాయని చెప్పారు. అనంతరం ఉత్తమ ప్రతిభ కనబర్చిన ఉద్యోగులకు, ఆటపాటల్లో గెలుపొందిన విజేతలకు ఎమ్మెల్యే చేతుల మీదుగా షీల్డ్‌లు అందజేశారు. కార్యక్రమంలో రణస్థలం మండల జెడ్పీటీసీ సభ్యుడు టొంపల సీతారాం, ఎంపీటీసీల సంఘం మండల అధ్యక్షుడు మహంతి చినరామినాయుడు, వైఎస్సార్‌సీపీ నాయకులు గొర్లె శ్రీనివాసరావు, కిల్లారి సూర్యనారాయణ, గురాన ప్రసాద్, ఐసీడీఎస్ పీఓ ఝాన్సీ, అసిస్టెంట్ సీడీపీఓ సుగుణ, సూపర్‌వైజర్లు, అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

ఆశావర్కర్లపై పనిభారం తగ్గించాలి



డీఎంహెచ్‌ఓకు వినతిపత్రం అందజేస్తున్న ఆశావర్కర్లు

అరసవల్లి: జిల్లాలో ఆశావర్కర్లు తీవ్ర పని ఒత్తిడిలో ఉన్నారని, రాష్ట్ర ప్రభుత్వం జీతాలను పెంచినా పని భారం పెంచడం తగదని ఆశావర్కర్లు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు జిల్లా వైద్యారోగ్య శాఖ కార్యాలయం వద్ద మంగళవారం ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యోగ భద్రత కల్పించాలని, 62 ఏళ్ల పాటు విధుల్లో ఉండేలా చూడాలని, అన్ని ప్రభుత్వ పథకాలను వర్తింపచేయాలని డిమాండ్ చేశారు. అనంతరం డీఎంహెచ్‌ఓ డాక్టర్ బొడ్డేపల్లి మీనాక్షి ధర్నా శిబిరం వద్దకు వచ్చి మాట్లాడారు. విధుల్లో ఇబ్బందులుంటే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. కార్యక్రమంలో సీఐటీయూ నేతలు కె.నాగమణి, అమ్మన్నాయుడు, సూరయ్య, ఆశావర్కర్ల సంఘ నేతలు అమరావతి, ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్తంగా..

కల్లుగీత కార్మికులకు ధ్రువపత్రాల అందజేత



కల్లు గీత కార్మికులకు సర్టిఫికెట్లు అందజేస్తున్న రామ్‌మనోహర్‌నాయుడు

శ్రీకాకుళం రూరల్: ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చాటి చెప్పాలని, తెలుగుదేశం పార్టీ, ఎల్లో మీడియా చేస్తున్న అబద్ధపు ప్రచారాన్ని ప్రతిఒక్కరూ ఖండించాలని, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ యువనేత ధర్మాన రామ్‌మనోహర్‌నాయుడు పిలుపునిచ్చారు. శ్రీకాకుళం పరిధిలోని ఆయన కార్యాలయంలో మంగళవారం నైరా, అలికాం, సిలగాం శింగువలస గ్రామాలకు చెందిన కల్లు గీత కార్మికులకు గీత కార్మిక సర్టిఫికెట్లు అందజేశారు. కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు అంబటి శ్రీనివాసరావు, చంద్రమౌళి, ఓటుపల్లి కృష్ణ, దాలినాయుడు పాల్గొన్నారు.

భద్రమ్మ గుడి అభివృద్ధికి కృషి

శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ): బలగలోని భద్రమ్మతల్లి ఆలయ గోపురంపై ఇటీవల పిడుగుపడిన నేపథ్యంలో వైఎస్సార్‌సీపీ యువనేత ధర్మాన రామ్‌మనోహర్‌నాయుడు మంగళవారం సందర్శించారు. ఆలయ కమిటీ సభ్యులతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆలయ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో పార్టీ నగర అధ్యక్షుడు సాధు వైకుంఠరావు, అల్లు లక్ష్మీనారాయణ, ఎండ రమేష్, రెడ్డి చిరంజీవులు, దినేష్ తదితరులు పాల్గొన్నారు.

మొక్కలతోనే మానవాళి మనుగడ

శ్రీకాకుళం న్యూకాలనీ: మొక్కలను నాటి.. అటవీ సంపదను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని జిల్లా విద్యాశాఖాధికారి గార పగడాలమ్మ అన్నారు. ప్రపంచ అటవీ దినోత్సవం సందర్భంగా శ్రీకాకుళం ప్రభుత్వ బాలికోన్నత పాఠశాల ప్రాంగణంలో మంగళవారం మొక్కలు నాటారు. జిల్లా ఎన్‌జీసీ కోఆర్డినేటర్ ఉమామహేశ్వరి, క్లస్టర్ కోఆర్డినేటర్లు గోవిందరావు, మోషే, ఫారెస్టు రేంజ్ ఆఫీసర్ జి.జగదీశ్వరరావు, ట్రెయినీ ఎఫ్ఆర్ఓ నిహారిక, హెచ్ఎం ఎం.వాగ్దేవి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

27న ఔట్‌రీచ్ ప్రోగ్రాం

శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ): ఎంప్లాయిస్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ (మినిస్ట్రీ ఆఫ్ లేబర్ అండ్ ఎంప్లాయిమెంట్) ఆధ్వర్యంలో ఈ నెల 27న ఫిర్యాదులు పరిష్కరించడానికి ఔట్‌రీచ్ ప్రోగ్రాం(నిధి ఆప్కే నికత్) నిర్వహించనున్నట్లు నోడల్ అధికారి ఒక ప్రకటనలో తెలిపారు. రిమ్స్ ఆస్పత్రి రోడ్డులోని జిల్లా కార్యాలయంలో ఉదయం 10 గంటల నుంచి నిర్వహించే ఈ కార్యక్రమంలో పాల్గొని సమస్యలు విన్నవించవచ్చని పేర్కొన్నారు.

ఆర్టీసీ అభివృద్ధికి దోహదపడాలి

శ్రీకాకుళం అర్బన్: ఆర్టీసీ ఉద్యోగులంతా సంస్థ అభివృద్ధికి దోహదపడాలని శ్రీకాకుళం రెండో డిపో మేనేజర్ కె.ఆర్.ఎస్.శర్మ అన్నారు. శ్రీకాకుళం 2వ డిపో గ్యారేజ్ ఆవరణలో మంగళవారం ఆదర్శ ఉద్యోగుల అభినందన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన ఉద్యోగులకు నగదు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. అత్యధిక ఇంధనాన్ని పొదుపు చేసినందుకు డ్రైవర్ కె.జగదీశ్వరరావు, ఎం.చంద్రరావు, ఈ.దావీదు, ఉత్తమ సేవలు అందించిన కండక్టర్లు కె.శాంతమ్మ, ఎం.వి.లక్ష్మి, ఎస్.వాణి, ఎం.డి.జాఫర్, జి.బి.రావు, ఆర్.సి.హెచ్.రావు, జి.గణేష్, ఎస్.జి.రావు, కె.ఎ.రావు, పి.ఎస్.రావులను సత్కరించారు. కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ గంగరాజు, అసిస్టెంట్ ఇంజినీర్ (మెకానికల్) ఎం.చాణక్య, సూపరింటెండెంట్ శంకర్, కె.వి.రావు, ఎస్.డి.ఐ.మూర్తి, నిఘా భద్రతాదళ విభాగం అధిపతి సూరప్పడుపాల్గొన్నారు.

క్రీడలతో ఉజ్వల భవిష్యత్

ఎచ్చెర్ల క్యాంపస్: విద్యార్థులు క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్ సొంతమవుతుందని ఎచ్చెర్ల ఆర్మ్‌డు రిజర్వు డీఎస్పీ దున్న ప్రసాదరావు అన్నారు. ఎచ్చెర్ల ఆర్మ్‌డు రిజర్వు కార్యాలయంలో మంగళవారం రాష్ట్రస్థాయి జూనియర్ బాలల బ్యాడ్మింటన్ పోటీల్లో తృతీయస్థానం సాధించిన బాలికల జట్టును మంగళవారం అభినందించారు. ఈ నెల 17 నుంచి 19 వరకు నెల్లూరు జిల్లా కావలిలో ఈ పోటీలు జరిగాయి. కార్యక్రమంలో ఆర్ఐ బి.ప్రదీప్, శిక్షకులు మధుసూదన్, ఏఆర్ ఎస్సైలు మంగలక్ష్మి, పాణిగ్రహి, పూర్వ క్రీడాకారుడు పురుషోత్తం పాల్గొన్నారు.

దూసి ధర్మారావు సేవలు చిరస్మరణీయం



మాట్లాడుతున్న జగన్మోహనరావు

శ్రీకాకుళం కల్చరల్: ప్రముఖ కవి, రచయిత, చరిత్రకారుడు దూసి ధర్మారావు జిల్లాకు ఎనలేని సేవలు అందించారని, వారి విగ్రహాన్ని ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని పలువురు వక్తలు పేర్కొన్నారు. రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో దూసి ధర్మారావు 73వ జయంతి ఉత్సవం తరిణీకృష్ణ స్మారక ధార్మిక ట్రస్టు(వాడాడ) ఆధ్వర్యంలో మంగళవారం జరిగింది. కార్యక్రమంలో రెడ్‌క్రాస్ చైర్మన్ పి.జగన్మోహనరావు, కళాప్రవీణ బండారు చిట్టిబాబు, డాక్టర్ పులఖండం శ్రీనివాసరావు, హ్యూమన్ రైట్స్ సభ్యులు కనుగుల దుర్గా శ్రీనివాసరావు, దూసి రమణమూర్తి, వరదా ఆనంద్, బి.మల్లేశ్వరరావు, నిక్కు అప్పన్న, కల్యాణం రామ్మోహనరావు, రెడ్డి సత్యనారాయణ, మండ శ్రీనివాసరావు, ఎం.వి.కామేశ్వరరావు, పెంకి నాగేశ్వరరావు, వెంకన్న, వి.జి.కె.మూర్తి, నిక్కు హరి సత్యనారాయణ, ఆర్.వి.రమణమూర్తి పాల్గొన్నారు.